తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము

Telugu Literary And Cultural Association

# Amma .. a mother's day special

*Kameswari Bhammidipati*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

అవధులేలేని
ఆదరం అమ్మ
ఉగ్గుపాలతో
అమృతంపోసి
ఊసులాటతో
తన్మయమందు
ఇక్కట్ల్ ఇంధనమై
ఈప్సితాలీడేర్చు
బుడిబుడి నడకలు
తడబడనీక
నడకలు,  నడతలునేర్పు
నేర్పు ఓర్పులు
సుద్ధిబుద్ధుల
దీర్చిదిద్దు అమ్మ
ఓనమాలు దిద్దించి
అందలాలెక్కించు
కంటిలోనలుసు
కాలిలోముల్లుకే
కొండంత కలతచెంది
కోటివేల్పులకు
మ్రొక్కులిడు
కలకలలాడు

కన్న బిడ్డలగాంచి సంతృప్తి జెందు
నిందించినా
బాధించినా
వేధివిసిగించినా
వేసారక
మనసారా మన్నించి
ప్రేమించు
ప్రేమైక మూర్తి
ఉత్తములైనా
అధములైనా
ఏవగించక
ఆదరించు అమ్మ
ఇక్కట్లవేళ
అక్కునచేర్చి
సేదదీర్చు
ఆనందాల వేళ
ఆశీస్సులిచ్చి
ఆనందమందు
కష్టసుఖాలు
కలిమిలేములు
కక్ష, కార్పణ్యములకు
అతీతమౌ
మాతృమూర్తి
మమకారం
అంగట్లో అమ్మబడని
ఏవెల బోసికొనలేనిది
మాతృప్రేమ ఒక్కటే
ఆమని ఈవని
ఏచోటనైన
ఏప్రాణికైన
అమ్మను మించిన
దైవమేది?
అంతకుమించిన
వరమేది?

Post your comments on this article